## నమస్తే తెలంగాణ సండే క్లాసిఫైడ్స్

**కావలెను**



★**రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల** సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

**WANTED**

★**Wanted Security Guards & Marketing** Officers M/F at Sangareddy Sal: 25,000/-, Q: Degree, Age: 20 to 30 Yrs, Speak English & Hindi, Ph: 9490463421, 7972992966, 7093456901
NT-317971-All

★**RRR కు దగ్గరలో DTCP Approved Layout @** 4999/-. Company లో పనిచేయుటకు Marketing Directors Part Time/ Full Time, Salaried Free-lancers కావలెను. Cont: 8712379382, 9391665516.
NT-318390

**WANTED**

★**హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను,** పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం-16k to 18k ఏజెంట్ కమిషన్ 6k, Ph: 9640468899, 9640258899.
NT-310352-All

★**సిద్ధి వినాయక క్రియేటివ్ లాబ్స్ ప్రై.లి., జిల్లా/** మండలాల వారీగా పనిచేసేందుకు కోఆర్డినేటర్లు / కమ్యూనిటీ మేనేజర్స్ కావలెను. విద్యార్హత: టెన్త్ (పాస్/ ఫెయిల్), సాలరీ: రూ.15,000/- ఆపైన, ఆసక్తిగల వారు 7330552222 నెం.కు మీ రెజ్యూమ్‌ను వాట్సప్ చేయగలరు.
NT-318049-All

**శ్రీ మహర్షి మ్యారేజ్ బ్యూరో**



★**మీ అమ్మాయి/అబ్బాయికి** పెళ్లి సంబంధం కోసం వెతుకుతున్నారా..? అన్ని కులాల వారికి పెళ్లి సంబంధాలు కుదుర్చబడును. సంప్ర: శ్రీ మహర్షి మ్యారేజ్ బ్యూరో అయ్యప్ప గుడి వెనుక. పెద్దపల్లి. సెల్: 98481 72828.
NTK-322184

**షాపు అమ్మబడును**



★**కరీంనగర్** మంకమ్మతోట మేన్‌రోడ్‌లో వున్న రూప క్లాత్ సెంటర్ 15 లక్షలు విలువ చేసే గల మెటిరీయల్, ఫర్నీచర్ 5 లక్షలకే అమ్మబడును. సెల్: 99498 66693.
NTK-316659

**BUSINESS OFFER**



★**ప్రముఖ కంపెనీలో.. ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్‌గా** నెలకు మీ పెట్టుబడిపై 10% డివిడెండ్, ప్రతిరోజు ఆదాయం, 24/7 any time బ్యాంక్ ద్వారా విత్ డ్రా. Free ట్రైనింగ్: 9392870811.
NT-318050-All

**వర్కర్స్ కావలెను**

★స్టార్ మెన్స్ పార్లర్‌లో పనిచేయుటకు ఇద్దరు లేదా ముగ్గురు వర్కర్స్ కావలెను. జీతం: 12 వేల నుండి 18 వేల వరకు ఇవ్వబడును. కళాభారతి ఎదురుగా , కరీంనగర్ సెల్: 9985228626
NTK-316662

**FLAT FOR SALE**

★**కొంపల్లి జయభేరి పార్క్ 3 BHK** 1685 Sft. E/F ఉండటానికి సిద్ధంగా ఉన్న డీలక్స్ ప్లాట్స్ అమ్మకానికి కలవు సంప్ర: 9490316185.
NT-320755

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.





# ఈసీ ఫోకస్

- అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై స్పెషల్ ఫోకస్
- పకడ్బందీగా.. పారదర్శకంగా జరిగేలా ప్రణాళికలు
- వివిధ రకాల యాప్‌లతో నిఘా
- ఓటర్లకు తికమక పడకుండా ఈవీఎంలపై అభ్యర్థుల ఫొటోలు
- పోలింగ్ ప్రక్రియకు ముందుగానే పోస్టల్ బ్యాలెట్ల ముద్రణ
- ఇంకా మరెన్నో కార్యక్రమాల్లో ముందుకు

కలెక్టరేట్, అక్టోబర్ 14: రాబోయే అసెంబ్లీ ఎన్నికలు జిల్లాలో పారదర్శకంగా నిర్వహిస్తూ, ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసేందుకు జిల్లా ఎన్నికల సంఘం పలు చర్యలు చేపడుతోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకనుగుణంగా నూతన పద్ధతులు పాటిస్తూ, సరికొత్త విధానాలు అమలు చేసేందుకు కసరత్తు చేస్తోంది. అలాగే, ఈసారి పోలింగ్ శాతం పెంచేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నది. మారుతున్న కాలానికనుగుణంగా అందివచ్చిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ ఎన్నికల్లో వినియోగించేందుకు సర్వం సిద్ధం చేస్తోంది. ప్రధానంగా ఈవీఎంలపై అభ్యర్థుల ఫొటోలు ఏర్పాటు చేయడం, అక్రమాలు నిరోధించేందుకు సీ విజిల్ యాప్ వినియోగం, ప్రచారం, బహిరంగ సభల అనుమతుల కోసం ఈ-సువిధ, ఓటర్ హెల్ప్‌లైన్ యాప్, యూత్ పోలింగ్ సెంటర్లు, నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు, దివ్యాంగులు ఇంటివద్దనే ఓటేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడంలో తలమునకలయ్యారు. దీంతో, గతంలో జరిగిన ఎన్నికలకు భిన్నంగా 2023 సాధారణ ఎన్నికలు జరుగబోతున్నాయి. స్వరాష్ట్రంలో అక్షరాస్యత పెరుగుతున్నా, ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో అరవయ్యో దశకం పైబడ్డ ఓటర్లలో అత్యధిక మంది నిరక్షరాస్యులే ఉన్నారు. వీరంతా ఎన్నికల్లో గుర్తును చూసే ఓటు వేయడం సర్వసాధారణంగా వస్తోంది. గతంలో ఓటింగ్ యంత్రాలపై పార్టీ గుర్తు, అభ్యర్థి పేరు మాత్రమే ఉండేది. అయితే, తాము అనుకున్న గుర్తును పోలిన గుర్తులు కూడా పలు సందర్భాల్లో ఎన్నికల కమిషన్ స్వతంత్ర అభ్యర్థులకు కేటాయిస్తుంది. దీంతో, అనేక మంది తాము ఓటు వేసే గుర్తు అదే అనుకుని వేయడం, అది తాము అనుకున్న అభ్యర్థులది కాకపోవడం షరా మామూలుగా మారుతుంది. అలాంటి గుర్తులు అనేక మంది అభ్యర్థుల గెలుపును కూడా తలకిందులు చేశాయి. దీంతో, ఈసారి ఈవీఎంలపై అభ్యర్థుల ఫొటోలు ఏర్పాటు చేసేలా ఎన్నికల సంఘం వాటిలో స్వల్ప మార్పులు చేసింది. అలాగే, పోస్టల్ బ్యాలెట్ పైనా ముద్రించేందుకు చర్యలు చేపట్టింది.

**పోలింగ్ శాతం పెంపునకు మై ఓటర్ హెల్ప్ లైన్**

గతంలో ఒక ఇంటిలోని ఓట్లు వేర్వేరు పోలింగ్ బూతుల్లో ఉండేవి. అలాగే, ఓటు హక్కు ఉన్నదా? లేక తొలగింపునకు గురైందా అనేది కూడా తెలుసుకోవడం కష్టసాధ్యమయ్యేది. దీంతో, అనేక మంది ఓటు వేసేందుకు విముఖత చూపేవారు. దీనిని అరికట్టి, పోలింగ్ శాతం పెంచే క్రమంలో మై ఓటర్ హెల్ప్ లైన్ యాప్‌ను నూతనంగా ప్రవేశపెట్టింది. దీనిని అండ్రాయిడ్ మొబైల్ ఫోన్లో సులభంగా డౌన్లోడ్ చేసుకొని, ఓటరు కార్డులోని ఎపిక్ నంబర్ అందులో నమోదు చేస్తే ఏ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసే అవకాశం ఉందనే వివరాలు వెంటనే స్క్రీన్‌పై దర్శనమవుతాయి. ఆ వివరాల మేరకు తన ఓటు ఉన్న పోలింగ్ బూత్‌లోకి నేరుగా వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవచ్చు.

**అక్రమాల అడ్డుకట్టకు 'సీవిజిల్'**

ఎన్నికల్లో జరిగే అవినీతి, అక్రమాలకు సులువుగా అడ్డుకట్ట వేసేందుకు, సాధారణ పౌరుడు సైతం ఫిర్యాదు చేసేలా 2014లో ఎన్నికల సంఘం సీ విజిల్ యాప్ ప్రవేశపెట్టింది. గతంలో ఈ యాప్ ద్వారా జిల్లా ఎన్నికల యంత్రాంగానికి మాత్రమే ఫిర్యాదులు అందేవి. అక్కడి నుంచి కింది స్థాయిలో తనిఖీలు నిర్వహించే బృందాలకు సమాచారమందించేవారు. అనంతరం ఆ బృందాలు సంబంధిత ప్రాంతానికి వెళ్లడం, తనిఖీలు చేపట్టడం పెద్ద తతంగంగా మారుతోంది. తాజాగా ఈ యాప్‌ను ఆధునికీకరించి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు కూడా అనుసంధానం చేసింది. ఫిర్యాదుకు సంబంధించిన సమాచారం జిల్లా ఎన్నికల అధికారితో పాటు నియోజకవర్గ పరిధిలోని ఫ్లయింగ్ స్క్వాడ్‌కు చేరుతుంది. అక్రమాలకు సంబంధించిన ఫొటోలు యాప్‌లో అప్‌లోడ్ చేసిన గంట నలభై నిమిషాల వ్యవధిలో సంబంధిత తనిఖీ బృందాలు అక్కడికి చేరుకొని దర్యాప్తు చేపడుతాయి. అక్కడి నుంచే ఫిర్యాదుదారుకు కూడా సమాచారామివ్వడంతో పాటు అవినీతి, అక్రమాలకు చెక్ పెట్టే అవకాశముంటుందని జిల్లా ఎన్నికల యంత్రాంగం పేర్కొంటుంది.

**ముందుగానే పోస్టల్ బ్యాలెట్**

పోస్టల్ ఓటింగ్ ప్రక్రియలో భాగస్వాములయ్యే అధికారులు, సిబ్బంది కూడా ఈ సారి పోలింగ్ ప్రక్రియ ప్రారంభానికి ముందుగానే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. గతంలో పోస్టల్ బ్యాలెట్లను ఎన్నికల విధులకు హాజరయ్యే సమయంలో మాత్రమే పోలింగ్ సామగ్రి తీసుకునే కేంద్రంలో బ్యాలెట్లు వేసే అవకాశముండేది. దీంతో, అకౌంటింగ్ బృందాల ఏర్పాటు ఎన్నికల సమయంలో వ్యయ నియంత్రణ అనేది లేకుండా పోతోంది. ఫలితంగా ఇష్టారాజ్యంగా ఖర్చులు చూపుతుండగా, దుబారా అధికమవుతోందనేది ఎన్నికల సంఘం వాదన కాగా, ఈ ప్రక్రియతో దీనికి చెక్ పడనుంది. అలాగే ఎన్నికల సిబ్బందికి అయ్యే ఖర్చుల లెక్కలు మదించేందుకు మొదటిసారి నియోజకవర్గానికో అకౌంటింగ్ బృందాన్ని కూడా ఏర్పాటు చేసింది. దీంతో పాటు బరిలో నిలిచిన అభ్యర్థుల ఎన్నికల వ్యయ పరిశీలనపై కూడా దృష్టి సారించనుంది. గతంలో ప్రతి పదిహేను రోజులకోసారి పోటీ చేస్తున్న అభ్యర్థులు వివరాలు అందించాల్సి ఉండేది. అయితే, వాటి పరిశీలన కష్టసాధ్యమవుతుండగా, అభ్యర్థుల ఖర్చుల్లో కూడా భారీగా తేడాలు వచ్చేవి. క్షేత్రస్థాయిలో పరిశీలన కూడా కష్టసాధ్యమయ్యేది. ఈ నేపథ్యంలో లెక్కింపు బృందాలకు అప్పగించడంతో అభ్యర్థులు ఆచితూచి ఖర్చు చేస్తారనే భావన అధికారుల్లో నెలకొంది. అలాగే, మొదటిసారిగా యూత్ పోలింగ్ సెంటర్ల ఏర్పాటుకు జిల్లా ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. యువ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవడం కనబరుస్తున్న నిర్లక్ష్యాన్ని అడ్డుకునే క్రమంలో, యువ ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో యూత్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. వీటిని యువ అధికారులే నిర్వహించేలా విధులు కేటాయించనున్నారు. మొదటిసారి నియోజకవర్గానికి ఒకటి చొప్పున పోలింగ్ కేంద్రం నెలకొల్పేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వృద్ధాప్యంలో ఉన్న వారి కోసం, దివ్యాంగులకు ప్రత్యేకంగా వారి ఇండ్లలోనే ఓటు హక్కు వినియోగించుకునేలా అవసరమైన చర్యలు చేపడుతూ, పోలింగ్ శాతం పెంచేందుకు అందుబాటులో ఉండే అన్ని అవకాశాలు సద్వినియోగం చేసేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం ముమ్మర కృషి చేస్తోంది.

# రూ. 2.28 లక్షలు.. 58 గ్రాముల బంగారం

- ఉమ్మడి కరీంనగర్‌లో పట్టుకున్న పోలీసులు

రామగిరి/ ఓదెల/ఇల్లందకుంట అక్టోబర్ 14: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా భారీగా నగదు పట్టుబడుతున్నది. శనివారం జిల్లాలోని పలు చెక్‌పోస్టుల వద్ద పోలీసులు రూ. 2.28లక్షలు, 58 గ్రాముల బంగారం, 3040 గ్రాముల వెండి ఆభరణాలను పట్టుకున్నారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల వద్ద శనివారం సాయంత్ర వాహనాల తనిఖీల్లో భాగంగా కరీంనగర్‌లోని రాంనగర్‌కు చెందిన రాజ్‌పురోహిత్ పర్బాత్‌సింగ్ వద్ద రూ. 1.28లక్షలు పట్టుకున్నామని ఎస్ఐ రవిప్రసాద్ తెలిపారు. గుంపుల చెక్ పోస్ట్ వద్ద జమ్మికుంటకు చెందిన వ్యాపారి ఎదలాపురం భిక్షపతి వద్ద రూ. 5,02,800 విలువైన 3040గ్రాముల సిల్వర్, 58 గ్రాముల గోల్డ్ ఆభరణాలను పట్టుకున్నారు. ఏలాంటి రసీదు, పత్రాలు లేకపోవడంతో పట్టుకుని ఫ్లైయింగ్ స్క్వాడ్‌కు అప్పగించినట్లు ఎస్ఐ పొత్కపల్లి శ్రీధర్ తెలిపారు. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం సిరిసేడు శివారులో గురువారం అర్ధరాత్రి పోలీస్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు చేపట్టారు. జయశంకర్ జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని వేములపల్లికి చెందిన కంకటి రమేశ్ జమ్మికుంట నుంచి బైక్‌పై వెళ్తుండగా రూ.లక్ష ఉన్నట్లు గుర్తించి సీజ్ చేసిన్నట్లు జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్, ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు.

# భారత్ విజయంపై సంబురాలు



సంబురాల్లో క్రికెట్ అభిమానులు

పెద్దపల్లి టౌన్, అక్టోబర్ 14: అహ్మదాబాద్‌లో శనివారం జరిగిన పాకిస్థాన్, ఇండియా మధ్య జరిగిన కికెట్ మ్యాచ్‌లో ఇండియా విజయంపై శనివారం రాత్రి పెద్దపల్లి జెండా చౌరస్తాలో క్రికెట్ అభిమానులు సంబురాలు చేసుకున్నారు. మువ్వన్నెల జెండాలతో బైక్‌లపై వెళ్తూ సందడి చేశారు. కేక్‌కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఇక్కడ అభిమాను లు కొలిపాక సంపత్, గంగుల సంతోశ్, గోపు మోహన్, నాగుల మల్యాల సత్యం, ప్రమోద్, రమేశ్, సాయిచంద్, లక్ష్మన్, శ్రావణ్, బొంకూరి సుధీత్, తదితరులు ఉన్నారు.